క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ 14ఏళ్ల విభాగంలో శ్వేతాశ్రీ, కావ్యశ్రీలు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్‌కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ తెలిపారు. బుధవారం ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. ఈనెల 22 వరకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారని, హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీల్లో చెత్త వేయొద్దు



పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న పలు డ్రైనేజీలను పరిశీలించడంతోపాటు నూతనంగా కాలనీల్లో డ్రైనేజీలేని ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలని కోరారు. మురుగు నీరు రోడ్డుపైకి పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానిదేనన్నారు. డ్రైనేజీలోకి మురుగు నీటిని వెళ్లేలా చేయాలని సూచించారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు డబ్బాలు వేస్టేజీను వేయొద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

అలరించిన ఆటల పోటీలు

గోదావరిఖని: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో నిర్వహించిన ఆటల పోటీలు అలరించాయి. రన్నింగ్, త్రో బాల్, బాంబ్ ఇన్‌సిటీ పోటీలు నిర్వహించారు. మహిళలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మంథని: మంథని మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీశ్, మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీనివాస్ బుధవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామికి వినతిపత్రం అందించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యతో పాటు పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న నరేందర్, దేవేందర్

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో నిర్మాణం చేపడుతున్న అయ్యప్ప, రామాలయం ఆలయానికి గ్రామానికి చెందిన గసిగంటి నరేందర్, దేవేందర్ పటేల్స్ వారి తండ్రి ధర్మయ్యపటేల్ జ్ఞాపకార్థం రూ.20వేలు బుధవారం అందజేశారు. ఆలయ, గ్రామ పెద్దలు బిరుదు రాజయ్య, గట్టయ్య, పొన్నం కుమార్, కొట్టె ఉపేందర్, పెయ్యల భాస్కర్, గోస్కుల రమేశ్, పువ్వుల లింగయ్య, లక్కం రాజగట్టు, మూగ మల్లన్న, గసిగంటి శ్రీనివాస్, మెట్టు రాజేశం ఉన్నారు.

పరీక్ష ప్యాడ్‌లు అందజేత

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని తారుపల్లి జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి జగదీశ్వర్ అనే రిటైర్డ్ ఉపాధ్యాయుడు తన మాతృమూర్తి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, విద్యాసామగ్రి బుధవారం అందజేశారు. ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, హెచ్‌ఎం శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్, రమాదేవి, కరుణ, పార్థసారథి పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



గోదావరిఖనిటౌన్: అవగాహన కల్పిస్తున్న సీఐ

గోదావరిఖనిటౌన్: స్థానిక సర్కస్‌గ్రౌండ్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు మత్తు పదార్థాలపై బుధవారం కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వన్‌టౌన్ సీఐ-2, ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమాజంలో పెరుగుతున్న నేరాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీడీ కనుకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి, వన్‌టౌన్ ఎస్సై సమ్మయ్య, కళాశాల అధ్యాపకులు రెహమాన్, శంకరయ్య, కళారాధ, జగదీశ్వరి, శ్రీగోదా, రమాదేవి, షాహీన్, అస్మా పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

కమాన్‌పూర్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని కమాన్‌పూర్ ఎస్సై బేతి రాములు కోరారు. మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు చిన్న వయసులో మత్తు పదార్థాలకు అలవాటు పడి బైక్‌లపై వెళ్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్, డయల్ 100, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎలిగేడు: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం సేవలు, డ్రగ్స్ నిషేధం, డయల్ 100పై అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం సదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌరస్తాలో అక్రమ నిర్మాణం తొలగించాలి



వినతిపత్రం ఇస్తున్న వీహెచ్‌పీ నాయకులు

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్‌కు వీహెచ్‌పీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్ మాట్లాడారు. అక్రమంగా సింగరేణి స్థలాన్ని ఆక్రమించుకొని ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, మున్సిపల్ కమిషనర్‌తోపాటు సింగరేణి జీఎంకు కూడా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. నగర కార్యదర్శి మేడగోని రవీందర్, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్, ముష్కే సంపత్‌యాదవ్, అడిగొప్పుల రాజు, నేరెడుకొమ్మ వెంకటస్వామి, కొండపర్తి లింగన్న, మునగాల సంపత్, ఆరెల్లి జలందర్, కందుపుల ఆకాష్, శశి, శ్రావణ్‌కుమార్, సుధీర్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఎంబీఏ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిగాయి. కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధనకు శ్రమిస్తే మంచి ఫలితాలొస్తాయన్నారు. విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మహేశ్‌గణేశన్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, హెచ్‌వోడీ ఆరిఫ్, కౌసల్య, రామ్మోహన్, రమేశ్, శ్రావణి, శ్రీలత పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తాం



మాట్లాడుతున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తూ ప్రజలకు అండగా బీఎస్పీ నిలబడుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలో బుధవారం నిర్వహించిన పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో జెడ్పీటీసీ బండారి రామ్మూర్తితో కలిసి హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పోటీ చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజు, దుర్గయ్య, సాతూరి అనిల్, సాబిర్‌ఖాన్, మల్రెడ్డిపల్లి సతీశ్, అఖిల పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. బుధవారం ప్రాజెక్టు రోడ్‌లో ఉన్న స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయడం ప్రారంభించారు. రోడ్డుపై ఎత్తుగా ఉన్న బ్రేకర్ వాహనదారులకు కనిపించేలా రేడియం రంగులు వేస్తున్నారు. పర్మనెంట్ టౌన్‌షిప్ ఎదుట ఉన్న రింగ్ రోడ్ కొంత మేర గుంతలమయంగా మారిందని, దానికి మరమ్మతు కూడా చేపట్టి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

పబ్లిక్ టాయిలెట్ల పరిశీలన



టాయిలెట్లను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతపై అధికారులు పరిశీలించారు. బల్దియా పరిధిలోని పబ్లిక్ టాయిలెట్లను స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు పరిశీలించి, వాటికి మార్కులు వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పలు పబ్లిక్ టాయిలెట్లను స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులతో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు పరిశీలించారు. వరల్డ్ టాయిలెట్స్ డేను పురస్కరించుకొని ప్రభుత్వం 'క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్(సీటీసీ)' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. నగరంలోని పబ్లిక్ టాయిలెట్ల పరిశీలన, అందులోని సౌకర్యాలను పరిశీలించి మార్కులు వేస్తున్నారని తెలిపారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధూకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలి

కమాన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని జెడ్పీ సీఈవో ఎం.శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం జెడ్పీ సీఈవో తనిఖీ చేశారు. డైనింగ్ హాల్లో విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్వాహకులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతిరోజూ టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఆదేశించారు. సీఈవో వెంట ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో శేషయ్యసూరి ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బుధవారం మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీడీవో శ్రీనివాస మూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, సర్పంచ్ గొల్లె కావేరి, పాఠశాలల హెచ్‌ఎంలు సదయ్య, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న అధికారి

జ్యోతినగర్: మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల, స్కూల్ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ మెరాజ్ మహమూద్ అన్నారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం మైనార్టీ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విషజ్వరాల నుంచి విద్యార్థులను కాపాడాలని, పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వేడిగా ఉన్న, రుచికరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి అన్నిరకాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

రామగుండం: అంతర్గాం డిప్యూటీ తహసీల్దార్‌గా ఎలిగేడు మండలం నుంచి బదిలీపై వచ్చిన ఎస్.సాయికృష్ణ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

కేంద్ర పథకాలపై అవగాహన

ధర్మారం: మండలంలోని దొంగతుర్తిలో బుధవారం పీఎం మోదీ ప్రారంభించిన వికాసిత్ భారత్ సంగ్రామ యాత్రను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో రైతుల సంక్షేమ కోసం అమలు చేస్తున్న పథకాలను ఎల్‌ఈడీ స్క్రీన్ వీడియో ద్వారా ప్రజలకు వివరించారు. కేంద్ర పథకాల వివరాలతో కూడిన బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాడి బాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నోడల్ అధికారి రమేశ్, సర్పంచు పాలకుర్తి సత్తయ్య, బీజేపీ ఐటీసెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ, కాల్వ కుమార్, అలువాల సాయి, మోహన్, వైద్యాధికారి సుష్మిత, సూపర్‌వైజర్ జీవరాణి, వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

కమాన్‌పూర్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై గురువారం వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చేపట్టిన యాత్రలో భాగంగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, మర్కగిరి రాము, ఓంకార్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాల్లో పరీక్ష చేయించుకోవాలి

జూలపల్లి: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాల్లో పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి సూచించారు. వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా కాచాపూర్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు మోదీ ప్రభుత్వ హామీ ప్రచార రథంతో దృశ్యరూపక అవగాహన కల్పించారు.

మహాలక్ష్మి పథకంపై కళాకారుల ప్రదర్శన

ముత్తారం: మండలంలోని సర్వారం, కాజీపల్లిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలపై బుధవారం కళాకారులు తమ ఆటపాటలతో ప్రదర్శన చేశారు. కళాకారులు ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, బుర్ర శంకర్‌గౌడ్, కొంగ్ర వెంకన్నగౌడ్, గుండ్ల స్నేహలత, సతెంద్ర రాజన్న, కస్తూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, నారగోని సరిత పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఎలిగేడు: ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి బదిలీపై వెళ్లిన జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు మక్బూల్‌ను బుధవారం పాఠశాలలో సన్మానించారు. జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంఈవో కవిత, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీశైలం, పాఠశాల హెచ్‌ఎం దేవేందర్‌రావు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనా పోటీలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్‌లో బుధవారం టీటీడీ, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన సౌహల్య, దివిజ, సహల జూనియర్ విభాగంలో, సహస్ర, అభిరాం, సాయిదుర్గ, హర్షిని, హాస్య, సిరికి బహుమతి ప్రదానం చేశారు. గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ వి జయ్, టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ రాంరెడ్డి, కృష్ణమూర్తి, సదయ్య, రామ్మోహన్ రావు, అంజలి ఉన్నారు.


ప్రభుత్వ కళాశాలలో మెగా వైద్య శిబిరం

గోదావరిఖనిటౌన్: శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హైదరాబాద్ రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు రక్త, దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

జూలపల్లిలో సంకీర్తనలు

జూలపల్లి: మండల కేంద్రంలో బుధవారం వేములవాడకు చెందిన హరేరామ, హరేకృష్ణ ఇస్కాన్ ఆలయ భక్తులు గ్రామ సంకీర్తన నిర్వహించారు. జూలపల్లికి చెందిన కంది శ్రీనివాస్ ఆహ్వానం మేరకు గ్రామంలో సంకీర్తనతో పాటు ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు మన్శ్యాందాస్, రాజారాఘవదాస్, పురుషోత్తందాస్ పాల్గొన్నారు.

అర్హులను ఓటరు జాబితాలో చేర్పండి



మాట్లాడుతున్న తహసీల్దార్

సుల్తానాబాద్: 18ఏళ్లు నిండిన వయోజనులను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో అధికారులు బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో ఓటర్లను చేర్చుకునే ప్రత్యేక కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఓటరు జాబితాలో నుంచి పేర్లను తొలగించేందుకు దరఖాస్తుదారుల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మహేశ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెడ్ సిగ్నల్.. గేట్ ఓపెన్!



రెడ్ సిగ్నల్ పడ్డప్పటికీ ఓదెలలో ఓపెన్ చేసి ఉన్న గేట్

ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలో ఓదెల రైల్వేస్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ గేట్ వద్ద రెడ్‌సిగ్నల్ పడ్డప్పటికీ గేట్ ఓపెన్ ఉండడంతో వాహనాదారులు, ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నారు. కొన్నిరోజుల నుంచి రెడ్‌సిగ్నల్ ఉండి గేట్ ఓపెన్ చేసి ఉండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రైలు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు, వాహనదారులు జంకుతున్నారు. రైల్వేసిబ్బంది వెంటనే సిగ్నల్‌సిస్టంను సరిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలి



మాట్లాడుతున్న ఆర్డీవో మధుమోహన్

ఓదెల: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలని పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఫాం 8లో మార్పులు చేర్పులు చేయాలన్నారు. చనిపోయిన, పెళ్లయిన, డబుల్‌పేర్లను గుర్తించి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఓదెల తహసీల్దార్ యాకన్న, డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్‌కుమార్, ఆర్‌ఐ బండ రాజేందర్, బీఎల్వోలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

రామగుండం: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన మల్యాలపల్లి రైతాంగ సమస్యలు, ఇతరత్రా డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి బుధవారం ఎన్టీపీసీ (హెచ్‌ఆర్) సీఎస్‌ఆర్ డీజీఎం శామ్యేల్ ప్రశాంత్‌కు స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ వినతిపత్రం అందించారు. గతేడాది అధిక వర్షాలతో మల్యాలపల్లిలోని మత్తడి తెగిపోయిందని, సదరు మత్తడికి శాశ్వత నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. జీరో పాయింట్ నుంచి మల్యాలపల్లి గ్రామ ప్రధాన రహదారి నిర్మాణం, ఎస్సీ కాలనీకి తాగునీటి సరఫరా, సోలార్ లైట్స్ ఏర్పాటు, రైతులకు విత్తనాల పంపిణీ సమస్యలను ఎన్టీపీసీ అధికారులకు విన్నవించామని ఆయన తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ పేర్కొన్నారు. కార్పొరేటర్‌తో పాటు మల్యాలపల్లి గ్రామస్తులు ఇత్తినేని రాము, దాముక వెంకటనర్సయ్య, ముస్కె రాజయ్య, కనకరాజు, అంకతి సాయిలు, ఇత్తినేని బుచ్చయ్య, నారాయణ, అల్లం సుజాత, అంకతి తిరుమల, ఎన్టీపీసీ అధికారి యుగేందర్ రావు తదితరులు ఉన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

మంథని: మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ సియోను చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బుధవారం శ్రీరామ్‌నగర్‌లో వాడవాడలా తిరుగుతూ క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పాస్టర్లు అశ్వీరా దయారాజ్, పెంద్రు ప్రసన్నకుమార్, గద్దల రాజేశ్, మంథని మార్క్, సంఘం పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్‌కుమార్, అంటె రమేశ్, కామని మల్లారెడ్డి, ఉప్పల పాటి జాన్, కస్తూరి రాజేశం ఉన్నారు.


కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పాలకుర్తి: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై తీర్మానం చేసేందుకు కృషిచేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు సామాజిక న్యాయశాఖ కేంద్రమంత్రి రాందాస్ అథవాలేను కలిసి కోరారు. బుధవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో కోర్‌కమిటీ సభ్యులు కొండ్ర శంకర్ మాదిగ, గుర్రాల శ్రీనివాస్, నాగారం చిన్నబాబు, మంచాల యాదగిరి, మల్లెపోగు శ్రీనివాస్, చిన్నగొళ్ల యాదగిరి తదితరులు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరిని కలిసి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ తెలిపారు.

మొక్కు చెల్లించుకున్న మక్కాన్‌సింగ్ అభిమాని



గోదావరిఖనిటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ నాయకుడు కట్కూం ధనుంజయ్, ప్రియాంక దంపతులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఎమ్మెల్యేగా గెలుపొందితే 10,016 కొబ్బరికాయలు కొడతానని అయ్యప్పస్వామికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక శ్రీకోదండ రామాలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. జువ్వాడి వెంకటేశ్వరరావు, బొంతల రాజేశ్, కాల్వ లింగస్వామి, బోయిని మల్లేశ్‌యాదవ్, బొజ్జ కుమార్, హమీద్, నజీమ్, కారం వినయ్, గర్దం శ్రీను, బేబి శ్రీను, రేడియం శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ అందజేత



మంథని: మంథని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్‌ఆర్‌ఐ పిన్నింటి శ్రావణ్ రెడ్డి, గోదావరిఖని దుర్గానగర్‌కు చెందిన అమన్‌దీప్ రెడ్డి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా రూ.50వేల విలువ చేసే వస్తువులు అందజేశారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు షూ, సాక్సులు అందజేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. పిన్నింటి రవీందర్, సరళ, శ్రీనివాస్‌రెడ్డి శారద, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దొమ్మటి రవి, రవి కుమార్, శ్రీనివాస్, రాజిరెడ్డి, మహేందర్, సంపత్, శారద, వినీత, ఉమా సుందరి, వీరేశ్ ఉన్నారు.